RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జూన్ : 06 గురువారం సంపుటి : 28 సంచిక : 138




2 లో

## కందులకు శుభాకాంక్షలు తెలిపిన ఇమ్మడి

# కార్యకర్తలు ఓట్లు వేశారు...నాయకులే ముంచారు...!!

## - మార్కాపురం వైకాపా ఓటమి పై విశ్లేషకుల మాట

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమే. గెలిచినంత మాత్రాన కాలర్ ఎగరవేయకూడదు.. ఓడిన వాళ్ళు కృంగిపోకూడదు. రెండింటినీ సాధారంగా స్వాగతించడమే ప్రజాస్వామ్య లక్షణం. మార్కాపురం నియోజకవర్గం లో వైసీపీ నుంచి అన్న రాంబాబు,టిడిపి నుంచి కందుల నారాయణరెడ్డి పోటీ చేశారు. ఎన్నికల్లో కందుల నారాయణరెడ్డి,అన్నా రాంబాబు పై 13600 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. గిద్దలూరు ఎమ్మెల్యే గా ఉన్న అన్నా రాంబాబు ను, ఆ పార్టీ అధిష్టానం మార్కాపురం నుండి బరిలో దించింది. రెండు నెలల ముందు ఎన్నికల రంగంలోకి రావడం, వచ్చి రాగానే నాయకులు, కార్యకర్తలను పరిచయం చేసుకునే పనిలో అన్న రాంబాబు బిజీబిజీగా గడిపారు. నాయకులను నమ్మారు, ఎవరు న్యాయం చేస్తారు? ఎవరు అన్యాయం చేస్తారో? తెలియని పరిస్థితి. అలా నమ్మినవాళ్లే ఇప్పుడు సరిగ్గా పనిచేయలేదు అనేది రాజకీయ విశ్లేషకుల లెక్క. స్వంత సామాజిక వర్గం నెత్తిన పెట్టుకుంటుందని భావించినా,ఆ వర్గపు ఓట్లు ఏమాత్రం రాంబాబు కు ఫ్యావర్ గా పడలేదనేది స్పష్టమైంది. కోముట్లంతా ఒకటయ్యారు, మన మెందుకు కాకూడదు అంటూ రెడ్లు తీసుకొచ్చిన నినాదం వర్కౌట్ అయిం ది. ఒకవైపు కోముట్ల ఓట్లు పడక పోగా,మరోవైపు వైసీపీ రెడ్ల ఓట్లు కూడా టిడిపి వైపు మొగ్గడంతో కందుల నారాయణరెడ్డి మంచి విజయాన్ని చేజిక్కిం చుకున్నారు. ఎన్నికల్లో గెలవడం చాలా ముఖ్యం,,, దానికి ముందు రకరకాల మాటలు చెప్పడం పోల్ మేనేజ్మెంట్లో రకరకాల విన్యాసాలు చేయడం సహజం. కందుల నారాయణరెడ్డి పోల్ మేనేజ్మెంట్కు ఇవన్నీ కలిసొచ్చాయి. అదిగో కోముట్లు ఏకమయ్యారంటూ రెడ్లను ఏకం చేయడంలో ఆయన వేసిన



పాచిక భాగానే పనిచేసింది. అందుకే మార్కాపురం పట్టణంతో పాటు మండలంలోని అనేక గ్రామాల్లో, ఇంకా చెప్పాలంటే అనేక బూత్ లల్లో కందుల నారాయణరెడ్డి స్పష్టమైన మెజార్టీతో దూసుకుపోయారు. రాజకీయ పరిశీలకుల అంచనాల ప్రకారం మార్కాపురం మండలం తో పాటు కొనకనమిట్ల, పొదిలి మండలాల్లో వైఎస్ఆర్సిపి కి మంచి మెజార్టీ రావాలి. అయితే ఒక గొట్టిపడియ, ఒక కొండేపల్లి గ్రామాలు తప్పా మిగతా చోట్ల ఎక్కడ మంచి మెజార్టీ వచ్చిన దాఖలాలు లేవు.వేములకోట వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి స్వగ్రామం.ఇక్కడ వైసిపి కి నష్టం ఉందం టే.., ఏంజరిగిందో ఊహించుకోవచ్చు.మార్కాపురం పట్టణంలో టిడిపి మెజార్టీ తెచ్చుకోవడం 2009 సంవత్సరం తర్వాత ఇది రెండోసారి. 2009 ఎన్నికల్లో ఏ విధంగా అయితే ఓటింగ్ సరళి జరిగిందో ఈసారి కూడా అలానే జరిగింది. అందుకే ఆయన 13 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. మార్కాపురం పట్టణంలో 8 వేల ఓట్లు రావడం అంటే ఆషామాసి కాదు. 2009 లో వచ్చాయి,, మళ్ళీ ఇప్పుడు వచ్చాయి. వైశ్యులు బలంగా ఉన్న ప్రాంతంలో కూడా అన్నా రాంబాబు వెనుకబడి ఉండడం అర్థం చేసుకోవచ్చు. దీన్నిబట్టి వైశ్యులు కులానికి కాకుండా పార్టీకే ప్రాధాన్యత ఇచ్చారని స్పష్టమవుతుంది. వారిని బూచీగా చూపించి రెడ్ల ఓట్లను సాలిడ్ గా తమ వైపు తిప్పుకోవడంలో కందుల సఫలీకృతుల య్యాడు. అందుకే 13వేల ఓట్ల మెజార్టీ ఆయనకు వశమైంది. ఇక రాంబాబు వెంట చుట్టూ ఉన్న కో టరీ ఇదిగో మనం ఇక్కడ ఇన్ని ఓట్లు వస్తాయి, ఇలా గెలుస్తున్నాం అంటూ

2 లో

## నింగినంటిన సంతోషం...

# కార్యకర్తల కోలాహలం





అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా భారి మెజారిటీ తో గెలిచి తొలిసారి పొదిలి వచ్చిన సందర్భంగా కందుల నారాయణ రెడ్డిని కలవడానికి కార్యకర్తలు పోటిపడ్డారు. స్విట్లు పంచుకుంటు, నారాయణరెడ్డి తో సెల్ఫిల కొసం క్యూ కట్టారు.నారాయణరెడ్డి ప్రతి కార్యకర్తను అప్యాయంగా పలకరిస్తు విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరిక్షన్ బాబు ఓటమితో

# టీడీపీ కార్యకర్త కోటయ్య మృతి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా గూడూరి ఎరిక్షన్ బాబు స్వల్ప మెజారిటీతో ఓడి పోవడాన్ని తెలుసుకొని త్రిపురాంతకం మండలం కొత్త ముడివేముల గ్రామంలో టీడీపీ కార్యకర్త పులిగుజ్జు కోటయ్య బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో కుప్పకూలి హఠాన్మరణం చెందారు.కాగా ఉదయమే దోర్నాల మండలం రామచంద్రకోట గ్రామంలో దేవయ్య, ఎరిక్షన్ బాబు ఓటమి వార్తతో గుండెపోటుతో మృతి చెందారు.

# కందులకు శుభాకాంక్షలు తెలిపిన ఇమ్మడి

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కందుల నారాయణరెడ్డికి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలోని కందుల స్వగృహంలో నారాయణరెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఎన్నికల్లో సహకరించిన ప్రతి కార్యకర్తకు దన్యవాదాలు తెలిపారు.

## కార్యకర్తలు ఓట్లు వేశారు...నాయకులే ముంచారు...!!

**మొదటి పేజి తరువాయి**

వారిని బూచీగా చూపించి రెడ్ల ఓట్లను సాలిడ్ గా తమ వైపు తిప్పుకోవడంలో కందుల సఫలీకృతులయ్యాడు. అందుకే 13వేల ఓట్ల మెజార్టీ ఆయనకు వశమైంది. ఇక రాంబాబు వెంట చుట్టూ ఉన్న కోటరీ ఇదిగో మనం ఇక్కడ ఇన్ని ఓట్లు వస్తాయి, ఇలా  గెలుస్తున్నాం అంటూ అరచేతిలో స్వర్గం చూపించారు.తీరా బాక్సులు బద్దలు అయితే అక్కడ కనిపించింది మెజార్టీలు కాదు అన్ని బొక్కలే. ఇప్పుడు వాళ్లు ఓట్లు వేయలేదు వీళ్లు ఓట్లు వేయలేదు అంటూ సాకులు చెబుతున్నారు. మొత్తం మీద కొత్తగా రావడంతో ఎవరి నమ్మాలో ఎవరిని నమ్మకూడదో  ఏమాత్రం అర్థం కాని పజిల్ గా మారింది. ఒకటైతే చెప్పొచ్చు కందుల నారాయణరెడ్డి కన్నా అన్న రాంబాబుకు వచ్చిన ఓట్లు కేవలం 13600 తక్కువ మాత్రమే అంటే వచ్చిన ఓట్లు కార్యకర్తలు, అభిమానులు వేసిన ఓట్లే. రాంబాబు కి మరో 7 వేల ఓట్లు వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. పట్టణం లో వైశ్యులు, పల్లెల్లో రెడ్లు ఇలా ఎవరైతేనేమి,, నాయకులు మోసం చేశారు కానీ కార్యకర్తలు అభిమానులు మాత్రం మోసం చేయలేదు ఇది విశ్లేషకుల యొక్క విశ్లేషణ.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

# మంగళకుంట లో తెదేపా సంబరాలు



అగ్ని న్యూస్, తర్లుపాడు: మంగళకుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ యంగ్ స్టార్ కుర్రోళ్ళు కందుల నారాయణరెడ్డి ౼ గెలిచిన శుభ సందర్భంలో  జై కందుల నారాయణరెడ్డి అన్న జై జై నారాయణ రెడ్డి అన్న జై జై తెలుగుదేశం అంటూ కుంకుమలు చల్లుకుంటూ రంగులు చల్లుకుంటూ స్వీట్లు పెంచుకుంటూ  ఆనందోత్సవాలతో ఊరేగింపు నిర్వహించారు గ్రామవీధుల్లో తిరుగుతూ దేవుని వద్దకు వెళ్లి కొబ్బరికాయలు కొట్టి ఊరు సుఖసంతోషాలతో ఉండాలని నారాయణరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ,దేవుడు ఆయనకి ఆరోగ్యం సుఖసంతోషాలు కలుగజేయాలని తద్వారా ప్రజలందరికీ మంచి చేయాలని ఆకాంక్షించారు. ఆయన కోరిక మేరకు ప్రజలకు మేలు చేయాలని భగవంతుని కోరుకున్నారు. గ్రామం మొత్తం ఆనందంతో చిందులు వేశారు.

# గొబ్బూరు సమీపంలో రోడ్డుప్రమాదం



- ఇరువురు మృతి
- ప్రమాద మృతులకు ఎరిక్షన్ బాబు నివాళులు

అగ్ని న్యూస్,పెద్దారవీడు:మండలంలోని గొబ్బూరు వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో యర్రగొండపాలెం మండలం చెన్నారాయునిపల్లె గ్రామస్తులు మేకల బ్రహ్మయ్య,పోరేటి వెలుగొండయ్య మృతి చెందారు.విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు హుటాహుటిన మార్కాపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉన్న మేకల బ్రహ్మయ్య పోరేటి వెలుగొండయ్య భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసాఅందించారు. ఎరిక్షన్ బాబుతో పాటు మండల టీడీపీ నాయకులు ఉన్నారు.



# పసుపు మయమవుతున్న కార్యాలయాలు

అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలం గణపవరం లోని పంచాయితీ కార్యాలయం రంగు మారింది. వైసిపి ఘోర పరాజయం పాలై తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తున్న నేపథ్యంలో తెలుగు తమ్ముళ్ళు గ్రామంలోని పంచాయతి కార్యాలయానికి పసుపు రంగు వేయించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పర్యావరణ బాధ్యత ప్రతి ఒక్కరిది

## - జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బాలాజీ



అగ్ని న్యూస్,మార్కాపురం: పర్యావరణాన్ని పెంపొందించు కునేందుకు అలాగే స్వచ్ఛమైన గాలిని,ప్రకృతిని ఆస్వాదించేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ మొక్కలను నాటాలని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. బాలాజీ ప్రజలకు పిలుపు నిచ్చారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం స్థానిక కోర్టు ప్రాంగణంలో ఆయన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. బాలు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూపని కాశయ్య, కార్యదర్శి యద్దనపూడి అనిల్ కుమార్ అడ్వకేట్స్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలి

## - గుండ్లకమ్మ రేంజి అధికారి హెచ్. జీవన్ కుమార్




అగ్ని న్యూస్,గిద్దలూరు: పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యులు కావాలని గుండ్లకమ్మ రేంజి అధికారి హెచ్. జీవన్ కుమార్ తెలిపారు. గుండ్లకమ్మ రేంజి పరిధిలోని దిగువ మెట్ట వన విహారి నందు పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన విహారి ఆవరణలో దిగువ మెట్ట గ్రామస్తులు, మహిళల చేత మొక్కలు నాటించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గుండ్లకమ్మ రేంజి అధికారి హెచ్. జీవన్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం దిగువ మెట్ట డిప్యూటీ రేంజి అధికారి డీ.వంశీకృష్ణ, సెక్షన్ అధికారి ఎస్.కె జమాల్ వలి, అటవీశాఖ బిట్ అధికారులు, సెక్షన్ సిబ్బంది, స్వచ్ఛ సేవకులు, చెక్ పోస్టు హెల్పర్లు పాల్గొన్నారు.

# ముత్తుములకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన ముత్తుముల అశోక్ రెడ్డిని గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల దేవస్థానం అధ్యక్షులు ఒబిలిబోయిన వెంకటయ్య, కమిటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చల్లా రమేష్ ,ట్రెజరర్ మొరస బాల గురయ్య, ఉపాధ్యక్షులు జంగాల బాలయ్య, వార్డ్ కౌన్సిలర్ బోధనబోయిన చంద్రశేఖర్ యాదవ్, డాక్టర్ మొర్రి. పిచ్చయ్య యాదవ్, గంగుల పోలురాజు, నంద్యాల పీరయ్య , కడియం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు పర్యావరణ సమతుల్యతకై కృషి చేయాలి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: ప్రతీ ఒక్కరు పర్యావరణ సమతుల్యతకై కృషి చేయాలని యంఈఓ లు కోరారు.పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల వనరుల కేంద్రం పెద్దారవీడు నందు మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ1 పి శ్రీనివాసులుఎంఈఓ 2 యస్. వి . సి హెచ్ సుబ్రమణ్యం ఆఫీస్ కార్యాలయం నందు మొక్కలు నాటారు .ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల నందు మొక్కలు నాటినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. అదే విధంగా అందరూ పర్యావరణ సమతుల్యత కొరకు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ వి.ప్రవీణ్ కుమార్ , సి ఆర్ పి. వీరాంజనేయులు , వీరయ్య , ఐఆర్టీలు డి.బీబి, డి. బాలవర్ధి రాజు , పార్ట్ టైం టీచర్స్ వెంకటేశ్వర్లు, రవి , సురేష్ లు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా - ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని గిద్దలూరు టీడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఇంటి వద్ద అభిమానుల కోలాహలం సందడి కనిపించాయి. తనను ఆదరించి తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ అభినందనలు

**- వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.కారణాలు ఏమైనా ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని తాను ఈ నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి సమన్వయ కర్తగా నియమింపబడిన తర్వాత కొద్ది సమయంలోనే, నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో ప్రజలతో మమేకం కాగలిగానని ప్రజల ఆదరాభిమానాలను పొందానని తెలిపారు. తన వెంట నడిచిన వై ఎస్ ఆర్ సి పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులు, ఓటరు మహాశయులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ కార్యకర్తలకు, నన్ను ఆదరించిన ప్రజలందరి ప్రజల పక్షాన ప్రజా క్షేత్రంలో నిలిచి మీ కోసం పని చేస్తానని,అన్ని వర్గాలవారికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తానని ఇప్పటి దాకా నాపట్ల మీరు చూపిన అభిమానమే బలంగా చేసుకొని ముందుకు సాగుతానని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని ఆందోళన చెందవద్దని,ఓటమి పట్ల నిరాశ,నిస్పృహలకు గురి కావద్దని, కోపతాపాలు చెందకుండా సంయమనంతో ముందుకు సాగుదామని, భవిష్యత్ మనదేనన్న ధైర్యంతో ప్రయాణిద్దామని తెలిపారు. త్వరలో మిమ్మల్ని స్వయంగా కలుస్తాననీ, మీలో ఒకడిగా ఉంటానని సమిష్టి కృషితో ముందుకెళదామని అన్నా రాంబాబు తెలిపారు.

## మొక్కలు నాటిన వాసవి విజన్ క్లబ్





అగ్ని న్యూస్, మార్కాపురం: పర్యావరణ దినోత్సవము సందర్భముగా వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ఆవరణలో వేప మొక్కలు నాటడము జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ చినమనగొండ శివకుమార్, రీజినల్ చైర్పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్ కుమార్, క్లబ్ వ్యవస్థాపకఅధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు,స్కూలు స్టాఫ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం





అగ్ని న్యూస్,గిద్దలూరు: ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికారసంస్థ వారి ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణము నందు జరిగిన కార్యక్రమంలో మొదటగా డిప్యూటి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పి.శ్రీకాంత్ రెడ్డి,డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.జి.వి. శ్రీనివాసులు, 2 వ క్లాస్ మేజిస్ట్రేట్ తోట శ్రీనివాసులు,గిద్దలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.ఎన్. శేషశయనారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉదయగిరి మల్లికార్జునరావు, సీనియర్ న్యాయవాదులు యస్.వి.నాగేంద్ర బాబు, కె.రవి ప్రకాష్ బాబు, కె.సత్య సులోచన, ఎం.రంగా రెడ్డి, బి.గిరి, బి.ప్రకాష్, ఈ. సత్యనారాయణ, ఎం.పిచ్చయ్య, బి.సంధ్యా రాణి, ఎన్. అహల్య, డి.సిద్దయ్య, యస్.కె.ఫాజిల్, బి.రాజ్ కుమార్ నాయక్ మొదలగు వారు మొక్కలు నాటడం జరిగినది.అందంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పి.శ్రీకాంత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కై అడవులను కాపాడుకోవాలని, ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ వస్తువులు వాడితే జరిమానా విధించబడుతుందని, కావున ప్లాస్టిక్ ను పూర్తిగా మానివేసి భయంకర క్యాన్సర్ నుండి రక్షణ పొందాలని, జంతువులను కాపాడుకోవాలన్నారు.ప్లాస్టిక్ ఫ్రీ జోన్ నందు జీవించి, భావితరాలకు మంచి ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించాలన్నారు.ఘన పదార్థాల నిర్వహణకై ఇంటిలోని వ్యర్ధాలను తడి చెత్తగా,పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వారికి అందచేయలన్నారు.వర్షపు నీటిని సంరక్షించుకోవాలన్నారు.పర్యావరణ పరిరక్షణకు పచ్చని మొక్కలు ఎంతో సహాయం చేస్తాయని కావున ప్రతి ఒక్కరు ఒక మొక్కను తప్పనిసరిగా నాటాలని 2వ క్లాస్ మేజిస్ట్రేట్ తోట.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు పాల్గొన్నారు.




# ఒంటరి వాడే.. సత్తా చాటాడు..!

**- దరిమడుగులో వైకాపా కు బ్రేక్ వేసిన జవ్వాజి**

అగ్ని న్యూస్, మార్కాపురం:మండలంలోని దరిమడుగు గ్రామంలో విలక్షణ రాజకీయం చోటుచేసుకుంది. గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లు సాగుతుంది. రెండు వర్గాలుగా ఉండి ఇరువురు నాయకులు పార్టీని లీడ్ చేస్తున్నారు. ఇక టిడిపిలో ఒక్కడే ఉంటూ సత్తా చాటుకుంటూ ముందుకు సాగుతున్నాడు.వైసీపీలో సర్పంచ్ గా ఉన్న బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి ఒకవైపు, మాజీ జెడ్పిటిసి జవ్వాజి రంగారెడ్డి మరోవైపు నాయకత్వం వహిస్తున్నారు. ఇక తెలుగుదేశం పార్టీలో మాజీ సర్పంచి మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి రామాంజుల రెడ్డి ఒంటరి పోరు సాగించారు. నిజానికి ఈ గ్రామంలో 300 పైచిలుకు ఓట్ల మెజార్టీ వైసిపి కైవసం చేసుకుంటుందని అందరూ భావించారు. అయితే టిడిపి నాయకులు జవ్వాజి రామాంజులరెడ్డి రాజకీయ చతురతతో ఆ మెజార్టీ కుదేలైంది. కేవలం 25 ఓట్ల మెజార్టీతో వైసిపి మిన్న కుండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకు కారణం రామాంజులరెడ్డి రాజకీయంగా బీసీల్లో, ఎస్సీల్లో ,రెడ్డి సామాజిక వర్గంలో, మైనార్టీలలో మంచి పట్టు కలిగి ఉండడమే.తన వ్యూహాలతో,అడుగులతో వైసిపికి చుక్కలు చూపించి కేవలం పాతిక ఓట్ల మెజార్టీ మాత్రమే పొందేలా ఆయన చేసిన కృషిని మండల టిడిపినాయకులు అందరూ కూడా అభినందిస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మార్కాపురం ఎమ్మెల్యే కందుల ఇంటి వద్ద జన జాతర











ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)